క్లుప్తంగా

ఘనంగా రుద్ర రాజ శ్యామల పారాయణ సహిత యాగం



కాచిగూడ: అఖిల భారత పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నారాయణగూడలోని పద్మశాలీ భవన్‌లో నిర్వహిస్తున్న రుద్ర సహిత రాజశ్యామల యాగంలో భాగంగా మూడో రోజు ఆదివారం రుద్ర రాజ శ్యామల పారాయణ సహిత యాగం నిర్వహించారు. ఉదయం గణపతి పూజ స్థాపిత దేవతార్చనలు, రుద్ర రాజశ్యామల పారాయణ సహిత యాగం, హారతి, స్థాపిత దేవతార్చనలు, రుద్ర సహిత రాజ శ్యామల యాగం, హోక్షీరాభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సోమవారం గణపతి పూజ రుద్ర సహిత రాజశ్యామల యాగం, దిగ్బలి మహాపూర్ణహుతి, భక్తులకు మహాదాశీర్వచనం తీర్థ ప్రసాద వితర ఉంటుందని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి తెలిపారు. కార్యక్రమంలో మచ్చ ప్రభాకర్ రావు, బొల్ల శివ శంకర్, కందగట్ల శోభ, మచ్చవాణి, బొల్ల కవిత, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలి

- దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధానాగేందర్

కాచిగూడ: దసరా కానుకగా కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు రీజనల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధానాగేందర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ సాధనకై ఈ నెలాఖరున చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించి కేంద్ర న్యాయశాఖ మంత్రి, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌లకు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం బర్కత్‌పురలోని జేఏసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద న్యాయవాదులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను సాధించుకోవాలన్నారు. గతంలో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్ విషయంలో లా కమిషన్, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు.

26న 'అలయ్ బలయ్'

నల్లకుంట: దసరా పండగను పురస్కరించుకుని తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 26న 'అలయ్ బలయ్' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం నల్లకుంట రత్నానగర్ బస్తీలోని బీసీ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో 'అలయ్ బలయ్' ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి మురళీకృష్ణ మాట్లాడారు. రత్నానగర్ ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో గురువారం సాయంత్రం అలయ్ బలయ్ ప్రారంభమవుతుందన్నారు. పార్టీలు, కుల, మతాల కతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీలు, కుల సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. రత్నానగర్ బస్తీ అధ్యక్షుడు పి. ఈశ్వర్, జాగృతి కార్యదర్శి పాతకోటి మహేష్, ప్రతినిధులు ఎస్. రామ్‌జగదీష్ ముదిరాజ్, మాచర్ల అర్జున్, దిలీప్ కుమార్, మాల మహానాడు గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మరిపల్లి శ్రీకాంత్, ఎం.వెంకటేష్ పాల్గొన్నారు.

బతుకమ్మలకు స్వాగతం పలుకుతున్న అఖిలపక్ష నేతలు



దోమలగూడలో బతుకమ్మ సంబరాల్లో మహిళలు



ఒక్కేసి పువ్వేసి చందమామా..



గాంధీనగర్‌లో కోలాటం ఆడుతున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి

ముషీరాబాద్: ఒక్కేసి పువ్వేసి చందమామా... ఒక్కజాములాయే చందమామా అంటూ మహిళలు ఆడిపాడారు. తీరొక్క పువ్వుతో పేర్చిన బతుకమ్మలను తీసుకువచ్చి ఒకదగ్గరపెట్టి బతుకమ్మ పాటలకు అనుగుణంగా మహిళలు మైమరచి నృత్యాలు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదయా లకు చిహ్నమైన బతుకమ్మ ఆటపాటలతో నియోజకవర్గంలోని అపార్ట్‌మెంట్‌లు, కాలనీలు, బస్తీలు, ప్రధాన కూడళ్లు మారుమోగాయి. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, వివిధ డివిజన్‌ల కార్పొరేటర్లు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండగకు కొత్త వన్నెను తీసుకొచ్చారు. బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాల వద్ద ట్యాంక్‌బండ్, రాంనగర్ బతుకమ్మ చౌక్ వద్ద వేలాది మహిళలు బతుకమ్మ ఆడిపాడారు.

గాంధీనగర్‌లో...

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ వద్ద డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కోలాటం ఆడుతున్న బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్య రెడ్డి, కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, డీఎస్ రెడ్డి, ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌లు పాల్గొని కోలాటం ఆడారు. అనంతరం ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను శాలువతో సన్మానించా జ్ఞాపికను అందజేశారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక...

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ సంబరాలు ప్రతీక అని కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాల కమిటీ చైర్మన్ సి.పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేవైఎం మాజీ అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, కలకోట అరుణ్, ఉదయ్‌భగవత్, కిరణ్‌కుమార్, కె.ఉపేందర్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

- ఆడిపాడితూ సందడి చేసిన మహిళలు



అడిక్‌మెట్ బతుకమ్మ చౌక్ వద్ద...



అంబర్‌పేటలో..



బతుకమ్మతో..



బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో...



గ్రీన్ రిచ్ రెసిడెన్సీలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు



డీడీవీటీఆర్‌సీలో బతుకమ్మలను తీసుకొస్తున్న ఉపాధ్యాయులు



గాంధీనగర్‌లోని రాష్ట్ర తూనికలు కొలతలు శాఖ కార్యాలయంలో పూజలు చేస్తున్న ఉద్యోగులు

అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించండి



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం కాచిగూడలోని ఇంపీరియల్ క్యాస్టిల్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే ఓటు వేసి గెలిపించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎర్ర భీష్మదేవ్, డాక్టర్ బద్దుల శిరీష, ఓంప్రకాష్ యాదవ్, కె.సదానంద్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో 'ఆరు గ్యారంటీ' పథకాలు

- ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్



ముషీరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే వంద రోజులు తిరగకుండానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ముషీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిని తెలంగాణ ఉద్యమంతో గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని విమర్శించారు. నాడు ఆంధ్ర పాలకులను ఎదురించి పార్లమెంటులో పెప్పర్‌స్ప్రేలను ఎదుర్కొని కొట్లాడింది తానే అని ఆయన గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, ఆంధ్రాలో నష్టం జరుగుతుందని తెలిసినా ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకోని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అయితే ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీకి రిక్తహస్తాన్ని చూపించారన్నారు. ఈ దఫా జరిగే ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో తాను రెండు దఫాలుగా ఎంపీగా పని చేసిన సమయంలో తన ఎంపీ నిధులను కోట్లాది రూపాయలను ఇక్కడ అభివృద్ధి కోసం వెచ్చించానని ఆ ధీమాతోనే ఈ దఫా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ముషీరాబాద్‌తో నాకు విడదీయరాని అనుబంధం ఉందని ఈ దఫా తప్పనిసరిగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు చాలా విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినైనా తనను గెలిపించాలని కోరారు.

బీఎస్పీతోనే సామాజిక న్యాయం

కవాడిగూడ: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)తోనే రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి పోచగారి నరేందర్ అన్నారు. ఆదివారం కవాడిగూడ డివిజన్ పరిధిలోని ఉన్నికోట, కోదండరెడ్డినగర్ బస్తీలలో ఇంటింటికీ తిరుగుతూ బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్సీరాం, మాయావతి, డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆశయాలను వివరించారు. నాయకులు అబ్రార్‌హుస్సేన్ ఆజాద్, సోషియల్‌మీడియా ఇన్‌చార్జి దినకర్, మహిళా కన్వీనర్ చైతన్యసింగ్, ఉపాధ్యక్షులు విశ్వచారి, బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నందకుమార్, ముషీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు రహీంఖాన్, విశ్వనాథ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీ హోమం



ముషీరాబాద్: దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం రాంనగర్‌లోని తన నివాసంలో చండీ హోమంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుమార్తె బండారి విజయలక్ష్మి, డాక్టర్ జిగ్నేష్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

అన్నదానం...

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాంనగర్‌లోని అమ్మవారి మండపాల వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

వీఎస్‌టీలో ఆయుధ పూజ



ముషీరాబాద్: ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని వజీర్ సుల్తాన్ టూబాకో (వీఎస్‌టీ) కంపెనీలో ఆదివారం దసరా పండగను పురస్కరించుకొని ఆయుధ పూజ నిర్వహించారు. వీఎస్‌టీ కార్మిక సంఘం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయిలి ప్రభాకర్, బాబి, నరేందర్‌గౌడ్, రవియాదవ్, రణవీర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాచిగూడ: ఆర్టీసీ కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘుతో కలిసి డిపోలో నిర్వహించిన ఆయుధ పూజలో హైదరాబాద్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఓ) విజయభాను పాల్గొన్నారు. డిప్యూటీ ఆర్‌ఎం (ఎం), అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రీ కరెక్షన్‌లో 10 జీపీఏ సాధించిన విద్యార్థి

అంబర్‌పేట: గత ఏప్రిల్ నెలలో జరిగిన 10వ తరగతి పరీక్షలు ఫలితాలు మే నెలలో వెలువడ్డాయి. ఈ పరీక్షలలో అంబర్‌పేటలోని హైమావతి స్కూల్‌కు చెందిన మీర్జా అసద్ బేగ్ 9.8 జీపీఏ సాధించాడు. తెలుగు సబ్జెక్టులో తప్ప మిగిలిన అన్ని సబ్జెక్టులలో 10 జీపీఏ సాధించాడు. తెలుగు సబ్జెక్టులో 9 జీపీఎస్ సాధించాడు. తెలుగు సబ్జెక్టులో పది జీపీఏ సాధించలేక పోవడానికి కారణాలు తెలుసుకోవాలని, తెలుగు సబ్జెక్టులో కూడా పది జీపీఏ వస్తుందని నమ్మకంతో రీ వెరిఫికేషన్‌కు అప్‌లై చేశాడు. ప్రభుత్వ నియమాల ప్రకారం... రీ వెరిఫికేషన్ అప్‌లై చేసుకున్న విద్యార్థి జవాబు పత్రాల జిరాక్స్ విద్యార్థికి అందిస్తారు. రీ వెరిఫికేషన్ అప్‌లై చేసిన సందర్భంగా వచ్చిన జిరాక్స్ పేపర్‌ని పరిశీలించగా అందులో ఒక మూడు మార్కుల ప్రశ్న కరెక్షన్ చేయలేదు. ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్యాం ప్రభుత్వ పరీక్షల కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లింది. జవాబు పత్రాలను పరిశీలించి మళ్లీ తెలుగు పేపర్‌ను పరీక్షల కమిషనర్ రీ కరెక్షన్ చేయించారు. ఇందులో మూడు మార్కులు కలిపి తెలుగు సబ్జెక్టులో 73 మార్కులు సాధించి 10 జీపీఏ సాధించడంతో మొత్తంగా పదికి పది జీపీఏ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని అభినందించింది.

అవయవ దానం ప్రాణదానంతో సమానం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అవయవ దానం ప్రాణదాంతో సమానమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి అన్నారు. అవయవ దానం చేయడం అంటే ఎంతో సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అమ్మనేత్ర అవయవ, శరీర దాన ప్రొత్సాహకుల సంఘం 7వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ... సామాజిక స్పృహ ఉన్న వారు మాత్రమే అవయవదానం చేస్తారని అన్నారు. ఇతరులకు ప్రాణ దానం చేయడం అనేది గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. ఈ అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ వైస్ చైర్మన్ మంతెన వరలక్ష్మి, ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్, శరీర ప్రొత్సాహకుల సంఘం అధ్యక్షులు గంజి ఈశ్వరలింగం, గుప్తా జోత్స్న, జీవికె కిశోర్, కృష్ణచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



ముషీరాబాద్: బీఆర్ఎస్‌లో అడిక్‌మెట్ డివిజన్ వడ్డెర బస్తీకి చెందిన వల్లెపు సాయిరామ్, దండుగుల సంజయ్, కుంచెపు సాయి, గడ్డం సాయికిరణ్ తదితరుల ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ముఖ్య అతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఆయన కుమారుడు ముఠా జైసింహాలు యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్, చిట్టి, బొట్టు శ్రీనివాస్, యూనస్, అబ్బు, రాజు, కిషోర్, రవియాదవ్, బాబురావు, ఆకారం శ్రీనివాస్, గురుదీప్‌సింగ్, అస్లాం, ఖలీల్, అహ్మద్, పురుషోత్తమ్ పాల్గొన్నారు.

నల్లకుంట శంకరమఠంలో దుర్గాదేవి అలంకరణలో శారదాంబ



న్యూ రామాలయంలో సరస్వతి మాత



దోమలగూడ వినాయక నగర్‌లో...



దుర్గాదేవిగా జగన్మాత

దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఎనిమిదో రోజైన ఆదివారం అమ్మవారు దుర్గామత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున ఆలయాలు, మండపాలకు భక్తులు తరలిరావడంతో ఆయా ప్రాంతాలు కిటకిటలాడాయి. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

- ముషీరాబాద్, అంబర్‌పేట



గోల్నాక మార్కెట్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత గోనె ప్రదీప్ రావును సన్మానిస్తున్న దృశ్యం



బతుకమ్మ కుంటలో ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి



నారాయణగూడలో టీఎన్జీవోస్ నేత డాక్టర్ సత్యనారాయణగౌడ్ తదితరులు



నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం



వరలక్ష్మిగా చిక్కడపల్లిలోని నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అమ్మవారు

స్ఫూర్తిప్రదాత నాయిని నర్సింహారెడ్డి



నివాళులర్పిస్తున్న కుమార్తె సమతారెడ్డి, కుమారుడు దేవేందర్‌రెడ్డి, అల్లుడు శ్రీనివాస్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌రావు తదితరులు

ముషీరాబాద్: తెలంగాణ తొలి హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి మూడవ వర్ధంతి వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. నాయిని నర్సింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి లంబాడాతండాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఫౌండేషన్ అధ్యక్షుడు, నాయిని కుమార్తె వి.సమతారెడ్డి, ఉపాధ్యక్షులు, నాయిని కుమారుడు నాయిని దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... కార్మిక నాయకుడిగా, తొలి హోం శాఖ మంత్రిగా నాయిని నర్సింహారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. భోలక్‌పూర్, కవాడిగూడ, గాంధీనగర్, అడిక్‌మెట్, రాంనగర్ డివిజన్‌లలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు రోహిత్‌కుమార్, రేశం మల్లేష్, నేత శ్రీనివాస్, కల్వ గోపి, సిరిగిరి శ్యామ్, బుజ్జి వెంకటేశ్వర్‌రావు, సిరిగిరి కిరణ్, కార్తీక్‌యాదవ్, రమేష్, వెంకటేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో...

బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకుడు ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో నాయిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పున్నా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.